# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

www.ntnews.com /ntdailyonline

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 26.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4+16/12+32 పేజీల అదివారం అనుబంధం Pages: 16 +4+16/12+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 171 ‖ వెల (Price) రూ.8.00


సూర్యోదయం: 6-27, సూర్యాస్తమయం: 5-39. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తీక మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి పగలు 3-53 వరకు. నక్షత్రం: భరణి పగలు 2-05 వరకు. వర్జ్యం: రాత్రి 1-51 నుంచి రాత్రి 3-25 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-14 నుంచి సాయంత్రం 5-38 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-09 నుంచి సాయంత్రం 4-53 వరకు. అమృతకాలం: ఉదయం 9-27 నుంచి ఉదయం 11-00 వరకు.

# కరెంటు 3 గంటలే!

## ఇదీ కాంగ్రెస్ రహస్య ఎజెండా

**నేడు...**

**5 గంటల కరెంటు మస్తు!**

మేము కర్ణాటకలో 24 గంటల కరెంటేమీ ఇవ్వడం లేదు. రైతులకు 5.. 6.. 7 గంటల కరెంటు ఇస్తున్నం.. వ్యవసాయానికి ఆ మాత్రం కరెంటు సరిపోతుంది.

— డీకే శివకుమార్

**నిన్న...**

**3 గంటలు చాలు!**

తెలంగాణలో ఎక్కువగా ఉన్నవి చిన్న కమతాలే. వ్యవసాయానికి ఒక గంటసేపు కరెంటు ఇస్తే ఒక ఎకరం పొలం తడుస్తది. కాబట్టి రాష్ట్రంలోని రైతులకు మూడునాలుగు గంటల కరెంటు సరిపోతుంది. కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్నట్టు 24 గంటల కరెంటు రైతులకు అవసరం లేదు. 3 గంటలు చాలు. పొలం పారేందుకు రైతులు 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకోవాలి.

— రేవంత్

**మొన్న...**

**ధరణిని తీసిపారేస్తాం..**

ధరణిపై ఫిర్యాదులు వస్తున్నాయి. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తాం. బంగాళాఖాతంలో వేస్తాం. కౌలుదారు చట్టం తెస్తాం.. అన్ని కాలమ్స్‌తో కూడిన పాత పద్ధతిని ప్రవేశపెడతాం.

— భట్టి విక్రమార్క




### రైతులకు 5 గంటలు మస్తు..
### కర్ణాటకలో అంతే ఇస్తున్నం
### మేం 24 గంటలేమీ ఇవ్వడంలే
### మళ్లీ డీకే శివకుమార్ వ్యాఖ్య

**తెలంగాణ రైతన్నపై కాంగ్రెస్ పగవట్టింది.. ఇప్పుడిప్పుడే తెరిపిన పడుతున్న వ్యవసాయాన్ని దెబ్బకొట్టాలని కంకణం కట్టుకున్నది. ఆ పార్టీ నేతలు పదే పదే చేస్తున్న వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. వ్యవసాయానికి 5 గంటల కరెంటు చాలని కాంగ్రెస్ వ్యూహకర్త, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి ఉద్ఘాటించారు. శుక్రవారం బెంగళూరులో ఆయన దీనిపై మాట్లాడారు. కర్ణాటకలో తాము 24 గంటలు ఏమీ ఇవ్వడం లేదని 5 గంటలే ఇస్తున్నామని ఆయన గొప్పగా చెప్పుకున్నారు. సాగుకు 3 గంటల కరెంటు చాలు.. కావాలంటే 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని రేవంత్, రైతుకు భూమికి కవచంలా నిలిచిన ధరణిని ఎత్తేస్తామని భట్టి విక్రమార్క.. ఇప్పుడు శివకుమార్ అంటున్న మాటలు చూస్తుంటే తెలంగాణ వ్యవసాయాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ రహస్య ఎజెండా రచించిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**

(స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ రైతన్నపై పగబట్టింది. దేశానికి బువ్వపెడుతున్న తెలంగాణ రైతన్నను మళ్లీ దేహీ అనే పరిస్థితికి తీసుకురావాలని కంకణం కట్టుకొన్నది. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్తుపై కత్తిగట్టింది. ఏదో ఒకటి చేసి రైతుల జీవితాల్లో చీకట్లు నింపాలని కుట్రలు చేస్తున్నది. అందుకే సాగుకు కరెంటు 3 గంటలు చాలని ఒకరంటే.. 5 గంటలు చాలు అని మరొకరు, రైతుబంధు దుబారా అని ఇంకొకరు.. ఇలా చెడును పదేపదే చెప్పి మంచి అని నమ్మించవచ్చన్న విధంగా కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. 60 ఏండ్లు తెలంగాణను ఎడారిగా మార్చిన కాంగ్రెస్ నేతలు.. ఎంతో కష్టపడి పునర్జన్మ › 4వ పేజీలో

ఇది పూలమ్మ కోపం



## 3 గంటలు బాయికాడ పంటె రేవంత్‌కు ఎవుసం తెలుస్తది

### ఏసీ రూముల పంటె రైతుబాధలేం తెలుస్తయ్
### మేం కేసీఆర్‌కే ఓటేస్తం.. కాంగ్రెస్‌కు వెయ్యం
### కాంగ్రెసొస్తే పాములు కర్సుడు.. ఉరేసుకునుడే
### రేవంత్ మాట్లాడే మాటలకు అర్థం పర్థం లేదు
### నల్లగొండ జిల్లాకు చెందిన పూలమ్మ ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ వాళ్లను తీసుకొస్తే మళ్లా పాములు కరుసుడు, తేళ్లు కుట్టుడు, ఉరేసుకునుడు, మందు డబ్బాలు పట్టుకొని సచ్చుడు.. ఇలాంటివే వస్తాయని, అలాంటి బతుకులు తమకు వద్దేవద్దని స్పష్టం చేస్తున్నారు నల్లగొండ జిల్లా చిన్నసూరారానికి చెందిన పూలమ్మ. కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్‌తో ఆరెకరాల పొలం పారించుకుంటున్నానని, 300 బస్తాల వడ్లు పండుతున్నాయని తెలిపారు. ఆ వడ్లు కూడా కేసీఆరే కొంటున్నారని, ఏ రందీ లేకుండా హాయిగా ఉంటున్నామని వెల్లడించారు. ఆమె 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. 'మాకు ఆరెకరాల పొలం ఉన్నది. వేరేటోళ్ల పొలం కౌలుకు కూడా చేస్తం. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి హయాంలో మాకు నీళ్లే రాకుండే. మాకు ఇద్దరు ఆడపిల్లలు. ఆ కాలంలో వాళ్లకు ఆరు నెలలు. ఆ పొలం కాడికి, ఈ పొలం కాడికి మా ఆయన › 4వ పేజీలో









పాలకుర్తి రోడ్‌షోలో మంత్రులు హరీశ్, ఎర్రబెల్లి

## రిస్క్ వద్దు..
### ..కారుకే గుద్దు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ పదేండ్లు వెనక్కి
- కరెంటు ఉండదు.. పల్లెల్లో కరువు తాండవిస్తది
- 24 గంటలు తీసి 3 గంటల కరెంటిచ్చుడు మార్పా?
- ఆ పార్టీని నమ్మి మోసపోయిన కర్ణాటక ప్రజలు
- ఆ రాష్ట్ర రైతులే కాంగ్రెస్‌కు ఓటేయొద్దని చెప్తున్నరు
- డిసెంబర్ 3 తర్వాత గిరిజన బంధు అమలు
- మంగళ వారం టింగ్‌టింగ్‌మని రైతుబంధు పైసలు

పాలకుర్తి, మహబూబాబాద్, జనగామ, ఆలేరు, భువనగిరి, నర్సంపేట నియోజకవర్గాల్లోని రోడ్‌షోల్లో మంత్రి హరీశ్‌రావు › 5

## ఉద్యమం చేశావా?
### ..ఉద్యోగం చేశావా

కామారెడ్డి జిల్లా భిక్కనూరు, నిజామాబాద్ పట్టణం, హైదరాబాద్‌లోని గోషామహల్, మలక్‌పేటలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోలు

- పోటీ పరీక్షలు రాసినవా? ఇంటర్వ్యూకు పోయినవా?
- యువత ఆశలు, ఆకాంక్షలు మీకు తెలుసా?
- కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 1,012 ఉద్యోగాలు
- బీఆర్ఎస్ హయాంలో ఏటా 16,850 ఉద్యోగాలు
- తెలంగాణ కంటే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన రాష్ట్రం ఏదైనా ఉందా? › 2
- రాహుల్‌గాంధీకి మంత్రి కేటీఆర్ సూటి ప్రశ్నలు



నిజామాబాద్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్, అభ్యర్థి గణేశ్ గుప్తా

### కేటీఆర్‌కు ఎన్నికల సంఘం నోటీసు › 5

నేటి మధ్యాహ్నం వరకు జవాబు ఇవ్వాలని ఆదేశం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 66 per dozen | 84 | 154 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 106 | 175 |

Conditions Apply.

Issued in the interest of consumers


## బీఆర్ఎస్‌కు 90 సీట్లు పక్కా

### గులాబీ పార్టీకే మూడోసారి ప్రజాఆశీర్వాదం
### 60 స్థానాల్లో బీఆర్ఎస్‌దే ఏకపక్ష విజయం
### త్రిముఖ, ద్విముఖ పోటీలో కారుదే గెలుపు

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): 'ఔర్ ఏక్ బార్ కేసీఆర్!' ఇదీ తెలంగాణ ప్రజల నిశ్చితాభిప్రాయమని తెలుస్తున్నది. గత సాధారణ ఎన్నికల్లో వచ్చిన 88 స్థానాల కన్నా అదనంగా రెండు సీట్లు సొంతం చేసుకొని ఏకంగా 90 స్థానాలతో బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా దక్షిణభారత దేశంలో సరికొత్త రికార్డును సృష్టించబోతున్నట్టు స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందునుంచి వెలువడుతున్న సర్వేలు ఇదే విషయాన్ని వెల్లడించాయి. దాదాపు అన్ని సర్వేలు 'తెలంగాణలో సీఎం కేసీఆర్‌కు ఎదురు లేదు.. బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు' అని స్పష్టం చేశాయి. ప్రజాభీష్టానికి భిన్నంగా బీఆర్ఎస్ వ్యతిరేక శక్తులు సృష్టిస్తున్న 'మౌత్‌టాక్ వట్టి మౌత్‌వాషే'నని తెలంగాణ ప్రజలు విస్పష్టం చేయనున్నారని › 3వ పేజీలో

### హైదరాబాద్‌లో కారుదే జోరు

- 29 స్థానాలకు 20 చోట్ల బీఆర్ఎస్ హవా
- పాతబస్తీని నిలుపుకోనున్న మజ్లిస్ పార్టీ
- కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు దూరం › 3
- గులాబీ పార్టీకి కలిసొస్తున్న అభివృద్ధి అంశం
- రాష్ట్రంపైనా హైదరాబాద్ అభివృద్ధి ప్రభావం

## రేవంత్‌కు ఓటమే!

- కొడంగల్‌లో పరిస్థితి తారుమారు
- భయంతో వేరే ప్రచార సభలు రద్దు
- అందుకు సాంకేతిక కారణాల ముసుగు
- చివరి రెండ్రోజులు అక్కడే మకాం
- 2018 ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి
- నాడూ తప్పని ఓటమి.. నేడు రిపీట్!
- కాంగ్రెస్ సీఎంలంతా సొంత ఊర్లలోనే
- కష్టకాలంలో స్టార్ క్యాంపెయినర్లు
- నియోజకవర్గం దాటాలంటే వణుకు
- కాంగ్రెస్ గెలుపు సంగతి దేవుడెరుగు.. తాము గెలిస్తే చాలంటున్న నేతలు

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): గాలిగాలి అని గాయిగాయి చేస్తున్న కాంగ్రెస్ నేతలు.. పోలింగ్‌కు ముందే చేతులెత్తేశారు. స్టార్ క్యాంపెయినర్లు, రాష్ట్ర అగ్రనేతలు, చివరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా ఎన్నికల సభ అంటేనే జంకుతున్నారు. కాళ్లు, గడ్డాలు పట్టుకొని బతిమాలినా జనం రాకపోవటంతో అర్థంపర్థంలేని కారణాలు చెప్తూ సభలను రద్దుచేసుకొంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముందుగా నిర్ణయించిన సభలను కూడా రద్దుచేసుకొంటున్నారు. ఆయన 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఉండి కూడా ఇలాగే పోలింగ్‌కు ముందు సభలను రద్దుచేసుకొని పారిపోయారు. కొడంగల్‌లో అప్పటికే ఓటమి ఖరారు కావటంతో పలాయనం చిత్తగించారు. ఇప్పుడూ › 4వ పేజీలో

### క్యాలెండర్ సరే.. ఖాళీలెన్ని?

జాబ్ క్యాలెండర్ పేరుతో కాంగ్రెస్ మరో మోసం › 4